### రామాయంపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
## భారత్ జోడో పాదయాత్ర ప్రారంభం

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ తలపెట్టిన కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు నిర్వహించే భారత్‌జోడో పాదయాత్రకు సంఘీభావంగా స్థానిక బ్లాక్ కాంగ్రెస్ ఆద్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. గురువారం నాడు మెదక్ చౌరస్తాలో ప్రారంభించిన పాదయాత్ర నిజాంపేట వరకు చేపట్టారు. ఈ పాదయాత్రలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, మండల అద్యక్షుడు శ్యామ్‌రెడ్డి, పట్టణ అద్యక్షుడు చింతల యాదగిరి, టీపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రబాత్‌రావు, నాయకుటు అల్లాడి వెంకటేశ్, శివకుమార్, విప్లవ్, చాకలి వెంకటితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

### మల్లన్నసాగర్‌లో భూములు కోల్పోయిన
## మత్స్యకార్మికులకు చేపలు పట్టుకునే హక్కు కల్పించాలి

**తొగుట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**
మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన నిర్వాసిత గ్రామాలైన ఎటిగడ్డ కిష్టాపూర్, వేములఘాట్, పల్లెపాడు, ఎర్రవెల్లి, సింగారం, లక్ష్మాపూర్, రాంపూర్, తుక్కాపూర్, తొగుట మత్స్యకార్మికులకు చేపలు పట్టుకునే హక్కు కల్పించాలని ముదిరాజ్ సంఘం నాయకుల అధ్వర్యంలో తొగుట తహశీల్దార్‌కు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్నసాగర్‌లో 76 చెరువులు,కుంటలతో కలిపి 800 మంది సభ్యులు గల 8 గ్రామాల మత్స్య సహకార సంఘాలు మల్లన్నసాగర్‌లో కోలో ్వడం జరిగిందన్నారు. ఇంకా 1500 మంది సభత్వం కోసం ఎదురుచూస్తున్నారని సభ్యత్వం కల్పించాలన్నారు. కార్యక్రమల్లో మష్టి యాదయ్య, ఉల్లేంగల సాయికుమార్, బోయిన బాల్‌రాజు, గోపని రమేష్, చిక్కుడు బాలమల్లు, ఉప్పలయ్య, బర్రెంకల రవి, యాదయ్య, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

## భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ అధికారులను అదేశించారు. గురువారం సిద్దిపేట అర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రంగనాయకసాగర్ కాలువ పెండింగ్ భూపేకరణపై పూర్తి చేయాలన్నారు. రంగనాయకసాగర్ కెనాల్ నిర్మాణానికి నారాయణరావుపేట, చిన్నకోడూరు, నంగునూర్ మండలాలలో అవసరమైన పెండింగ్‌లో ఉన్న భూములను ఇరిగేషన్ అధికారులతో కలిసి చర్చించారు. భూసేకరణ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో అర్డీఓ అనంతరెడ్డి, ఇరిగేషన్ ఈఈలు, ల్యాండ్ అకి ్వషన్ తహశీల్దార్లు పాల్గొన్నారు.

### నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ రమణకుమార్



అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నేడు(శుక్రవారం) జరగబోయే వినాయక నిమజ్జన ఏర్పాట్లరు గురువారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయన మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారు లను ఆదేశించారు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతగోపాల్, డిఎస్‌పి రవీందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, కౌన్సిలర్ విద్యాసాగర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, సిఐ నవీన్‌కుమార్, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### సంగారెడ్డి పట్టణంలో...

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని వినాయకులను నిమజ్జనానికి జిల్లా ఎస్పీ, మున్సిపల్ అధికారులు గురువారం సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు కట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. మహబూబ్‌సాగర్‌కట్టపై వచ్చే వినాయకులను నిమజ్జనం చేయడానికి ఏర్పాటు చేసిన క్రెన్‌పై మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగులవిజయలక్ష్మిరవి, కమిషనర్ చంద్రశేఖర్, డిఈ ఇంతియాజ్, కౌన్సిలర్‌లు, టీఆర్‌ఎస్ నాయకులు ఎక్కి పరిశీలించారు. వీరితో పాటు జిల్లా ఎస్పీ రమణ కుమార్, డిఎస్పీ రవీంద్రారెడ్డి, తాహసిల్దార్ స్వామి, పట్టణ సిఐ రమేష్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శనివారం సాయంత్రం 4 గంటలవరకు విగ్రహాలను రథాలపై ఎక్కించి 12 గంటల వరకు చెరువు కట్టపై తీసుకురావాలని గణేష్ నిర్వాహకులకు ఆయన విజ్ఞాప్తి చేశారు. డీజేలకు అనుమతి ఉండదన్నారు. నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులతో ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

### గణేష్ నిమజ్జనానికి ప్రతి ఒక్కరూ సహరించాలి

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** గణేశ నిమర్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, భక్తి శ్రద్దలతో ముగిసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ రమణకుమార్ వినతి చేశారు. గురువారం సంగారెడ్డి పట్టణ శివారులోని మహబూబ్‌సాగర్ చెరువు కట్టను పరిశీలించారు. పట్టణంలో ప్రతిష్టించిన గణనాథులను మహబూబ్‌సాగర్ చెరువులో నిమర్జనం చేస్తూ ఉండటంతో నిమర్జనానికి అవసరమైన ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శనివారం సామూహిక గణేశ నిమర్జనం ఉన్నందున చెరువు కట్టపై మున్సిపల్ ఆధ్వర్యంలో 2 క్రేన్‌లు, లైటింగ్, బ్యారికేడ్స్‌లు ఏర్పాట్లు చేస్తారన్నారు. సాయంత్రం 4 గంటల వరకు వక్రతుండుని విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించుకున్న వాహనాలపై ఎక్కించుకుని రాత్రి 12 గంటలవరకు చెరువుకట్టపైకి వచ్చేలా చూసుకోవాలని ఉత్సవ కమిఇ నిర్వాహకులకు సూచించారు. ఉరూగింపులో డిజెలకు అనుమతి లేదని, అందుకు నిర్వాహకులు పోలీసుకలు సహకరించాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్‌పి రవీంద్రారెడ్డి, పట్టణ సిఐ రమేష్, మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్, తహసీల్దార్ స్వామి, మున్సిపల్ డీఈ,ఎఈలు ఉన్నారు.

### నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన ఏసిపి

**హుస్నాబాద్, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎల్లమ్మ చెరువుకట్ట వద్ద నేడు (శుక్రవారం) జరగనున్న గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను గురువారం ఏసిపి వాసాల సతీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన సమయంలో ఉండాల్సిన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులను, ఎలక్రిసిటీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పోలీస్ సిబ్బందిని ఆదేశిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజితవెంకన్న, కమిష నర్ సుంకె రాజమల్లయ్య,సీఐ ఎర్రల కిరణ్,ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ పాల్గొనా న్నరు.

### తహసీల్దార్ కార్యాలయంలో విద్యుత్ అంతరాయం

#### చీకట్లో విధులు నిర్వహించిన సిబ్బంది

**కోహేడ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో గురువారం కార్యాలయంలో తహశీల్దార్‌తోపాటు సిబ్బంది చీకట్లో విధులు నిర్వహించారు. అత్యవసర పనులు ధరణి, జిఎల్‌ఎంపిఓబి టీఎం 33 మిస్సింగ్ సర్వేనెంబర్ సంబంధించిన పనులు త్వరగా పూర్తి అవ్వాలని పనులు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ ఎం.డి.జావేద్ అహ్మద్ తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా అత్యవసర జనరేటర్ సౌకర్యం లేకపోవడంపై అయన విచారం వ్యక్తం చేశారు.



సెల్‌ఫోన్ టార్చ్ లైట్‌తో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

### నేషనల్ పంచాయతీ అవార్డుల కోసం
## జిల్లాలోని అన్ని పంచాయతీలు పోటీలో పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
నేషనల్ పంచాయతీ అవార్డుల కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు పోటీలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను అదేశించారు. నేషనల్ పంచాయతీ అవార్డు కోసం గ్రామ పంచాయతీల నుంచి దరఖాస్తు చేసుకోవడంపై మండల స్థాయి అధికారులకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో గ్రామీన అభివృద్ధిశాఖ అధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతూ అన్ని గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో ముందున్నాయని తెలిపారు. అవార్డులు, ప్రశంసలు సమర్థవంతంగా పనిచేయడానికి ఎంతో ప్రోత్సాహం అందిస్తాయన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలు అవార్డు పొందడానికి అర్హత కలిగి ఉన్నందున అన్ని గ్రామ పంచాయతీల నుంచి నేషనల్ పంచాయతీ అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పాపర్టీ ఫ్రీ అండ్ లైవ్ లీ హుడ్స్ పంచాయతీ, హెల్తి, చైల్డ్ ఫ్రెండ్లీ, వాటర్ సఫిసియంట్, క్లీన్ అండ్ గ్రీన్, సెల్ఫ్ సఫిసియంట్ ఇనా ్ఫ్రస్ట్రక్చర్, సోషల్లీ సెక్యూర్ట్, పంచాయతీ విత్ గుడ్ గవర్నెన్స్,ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ ఈ 9 థీమ్‌లను ప్రామాణికంగా తీసుకున్నందున అయా అంశాలలో రూపొందించిన ప్రశ్నలకు జిల్లాలో గ్రామ పంచాయతీల వారీగా సాధించిన అభివృద్ధి వివరాలను సరైన పద్ధతిలో సమాధానాలు అన్‌లైన్‌లో రాసి పంపించాలన్నారు. ఎండిడిఓలు, ఎంపిఓలు, ఎంఈఓలు, సీడిపివోలు, మెడికల్ అఫీసర్స్, ఈజీఎస్ ఎపిఓలు, ఐకెపి, ఎపిఎంలు పొరపాట్లకు తావులేకుండా సంబంధిత అంశాలను క్లుప్తంగా జవాబులో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డీఓ గోపాల్‌రావు, జడ్పీ సీఈఓ రమేష్, డిపిఓ దేవకీదేవి, డిఎంఅండ్‌హెచ్ఓ కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు శ్రద్ధ వహించాలి

**మెదక్ అర్బన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. గురువారం తన ఛాంబర్‌లో డీఆర్‌డీవో శ్రీనివాస్, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ, యునెస్కో జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్‌తో కలిసి క్రిములు కాదు.. ఆహారం తినండం అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, ఎక్కడైనా ఆహారం తినడానికిముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, లేకుంటే వ్యాధికారక క్రిములు చేతుల ద్వారా శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి గరిచేస్తాయని అన్నారు. అనంతరం మెదక్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులపాఠశాల, కళాశాలను సందర్శించి విద్యార్థినులతో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఆహారం రుచికరంగా వండుతున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్‌ను సందర్శఇంచి మెనూచార్ట్‌ను అక్కడ ఏర్పాటు చేయాలని వార్డెన్‌కు సూచించారు. వంటగదిలో ఉన్న సరుకులను పరిశీలించి సర్దిపెట్టుకోవాలన్నారు. వంటిగది వెనుక పారుతున్న మురుగునీరును చూసి వెంటనే కాలువతీసి మురుగు నీరు పోయేలా చూడాలని అక్కడ ఉన్న మున్సిపల్ కమీషనర్ శ్రీహరిని ఆదేశించారు. వసతి గృహ గదులను సందర్శించి సరిపోను పరువులు లేకపోతే పైఅధికారులకు తెలిపి ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. ఆ తరువాత తరగతి గదులకు వెళ్లి అప్పుడే లెక్కల సబ్జెక్టు అయిన పాఠ్యంశంపై పిల్లలను ప్రశ్నించి బోర్డుపై లెక్కలు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు ఎల్లప్పుడు పరిశుభ్రతను పాటించాలని, సబ్బుతో చేతులను శుభ్రపరచుకోవాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటామని హితవు చెప్పారు. అలాగే జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై అధికారుల పర్యవేక్షణ ఉండాలని, వసతి గృహాలలో స్నానపు గదులు, మూత్రశాలలు, వసతి గృహ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థులకు మెనూ ప్రకారంగా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సాంఘీక సంక్షేమ శాఖ సహాయ కార్యదర్శి శ్రీదేవి, జిల్లా సమన్వయ అధికారి ప్రధానాచార్యులు వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, మున్సిపల్‌కమిషనర్ శ్రీహరి, ఉపాధ్యాయులు లక్ష్మి, సలోమి, మేషక్, దయాకర్ పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ తదితరులు



నిమజ్జన ఏర్పాట్లపై పోలీసులతో మాట్లాడుతున్న సీపీ శ్వేత

## వినాయక నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

### సీపీ ఎన్.శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను అదేశించారు. గురువారం అమె జిల్లా కేంద్రంలో పర్యటించి వినాయక నిమజ్జన ప్రదేశాన్ని శోభయాత్ర రూట్ మ్యాప్‌ను లాల్‌కమాన్, గాంధీ చౌరస్తా, అంబేద్కర్ సర్కిల్, నర్సాపూర్ ఎక్స్ రోడ్డు, విక్టరీ చౌరస్తా, భారత్‌నగర్, నిమజ్జన ప్రదేశం కోమటిచెరువు తదితర ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం అమె మాట్లాడుతూ వినాయ నిమజ్జన కార్యక్రమం నిఘా నీడలో జరగాలన్నారు. శోభాయాత్రలో డిజేలకు అనుమతి లేదని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటున్నామన్నారు. శోభాయాత్ర సిద్దిపేటతోపాటు గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక తదితర ప్రాంతాలలో శాంతియుత వాతావరణంలో జరిగేలా పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటమన్నారు. మండపాల నిర్వహకులు మంచి కండిషన్‌లో ఉన్న వాహనాలను మాత్రమే శోభయాత్రకు వినియోగించాలన్నారు. నిమజ్జన ప్రాంతాలలో గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో శోభాయాత్ర బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు, స్లోగన్‌లు లేదా రెచ్చగొట్టే భంగిమలు లేదా బ్యానర్‌లు ఇతర చర్యల ద్వారా ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని సమస్యలు సృష్టించే ప్రయత్నం ఎవరు చేసినా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా నిబంధనలు అతిక్రమించినా సంబంధిత వ్యక్తులపైఊ చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏసీపీ చల్లా దేవరెడ్డి, వన్‌టౌన్ సీఐ బిక్షపతి, టూ టౌన్ సీఐ రవికుమార్, త్రీ టౌన్ సీఐ భానుప్రకాష్, మున్సిపల్, అర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## ఒకే నినాదం.. ఒకే లక్ష్యం భారత్ జోడో యాత్ర

### -డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**నిజాంపేట, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** జనంతో మమేకమవుతూ అన్యాయాలపై గళమెత్తుతూ, కుల, మత, వర్గ, ప్రాంత బేధం లేకుండా మేరా భారత్ మహాన్ అని పిడికిలెత్తి ఐక్య గళం వినిపిస్తూ జనం కోసం, జాతి కోసం, ప్రజాస్వామ్య విలువల కోసం పరితపిస్తూ వేసే అడుగు.. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారతీయులను ఐక్యం చేసే లక్ష్యంతో కదులుతున్న భారత్ జోడో యాత్రకు సంఘీభావ యాత్ర చేపట్టడం జరిగిందని డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రామాయంపేట నుండి మొదలుకొని నిజాంపేట వరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు మద్దతుగా సంఘీభావ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కఠారెడ్డి తిరుపతిరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మ్యాడం బాలకృష్ణలు హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ సమైక్యత, సమగ్రత కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలన్నారు. ముఖ్యంగా కుల, మత విద్వేషాలతను రెచ్చగొడుతూ భారత దేశాన్ని ధ్వంసం చేస్తున్న బీజేపీ పార్టీకి బుద్ధి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కన్నగారి లింగంగౌడ్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ నసీరోద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రాజయ్య, యువజన అధ్యక్షులు రమావత్ వినోద్, కాంగ్రెస్ నాయకులు చింతల స్వామి, మధుసూదన్‌రెడ్డి, పంజా మహేందర్, మారుతి, గరుగుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





జోడోయాత్రకు సంఘీభావ యాత్రను నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## అండర్‌బ్రిడ్జి వేయకుండా రహదారి పనులు చేయకండి

**రామాయంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**
రామాయంపేట పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారిపనులలో భాగంగా చేస్తున్న పనులతో తమ గ్రామానికి చెందిన వారితో పాటు పశువులకు రోడ్డు దాటడానికి ఇబ్బందులు ఎదురవుతాయని, అండర్‌బ్రిడ్జి వేయకుండా రహదారి పనులు చేయవద్దంటూ రామాయంపేట మున్సిపాలిటీ 7వార్డు పరిధిలోని గొలిపర్తి గ్రామానికి చెందిన ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం నాడు ఆధ్య హోటల్ సమీపంలో చేస్తున్న రహదారి పనులను వారు అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన పంట పొలాలన్ని ఈ ప్రాంతంలోనే ఉన్నాయని, ఆ పనులు చేసుకోవడానికి వెళ్లాలంటే తమకు సర్వాయికుంట పక్కనున్న మార్గం మాత్రమే ఉందన్నారు. అలాగే పొలాల వద్దకు ట్రాక్టర్లు వెళ్లాలన్నా, తమ పశువులు వెళ్లాలన్న చాలా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. రహదారిలో అండర్‌బ్రిడ్జి వేసిన తర్వాతనే రోడ్డును మూసే పనులు చేయాలని వారు సంబంధిత కాంట్రాక్టరుకు తెలిపారు. అలా చేయకపోతే గ్రామస్థులందరి పక్షాన పెద్దఎత్తున ఆందోళన చేస్తామని, ఎట్టి పరిస్థితులలో పనులు జరగనివ్వబోమని వారు హెచ్చరించారు.



జాతీయ రహదారిలో అండర్‌బ్రిడ్జి వేయాలని రోడ్డుపైకి చేరిన గొలిపర్తి గ్రామస్తులు

### రోడ్డు ఫెన్సింగ్ ఆపాలి

స్థానిక గొలిపర్తి గ్రామస్థులకు ఇబ్బంది కలిగే రహదారి ఫెన్సింగ్ పనులను తక్షణమే ఆపివేయాలని స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ సదరు కాంట్రాక్టరును ఆదేశించారు. తమ పంట పొలాలకు వెళ్లే దారిలో కంచె ఏర్పాటు చేస్తే తమ గ్రామానికి ఇబ్బందులు కలుగుతాయని గ్రామస్థులు చైర్మెన్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆక్కడికి చేరుకున్న ఆయన కాంట్రాక్టరును పిలిపించి రైతులకు వెళ్లేందుకు దారి విడిచిపెట్టి రహదారి ఫెన్సింగ్ పనులు చేసుకోవాలని సూచించారు. అందుకు కాంట్రాక్టరు గ్రామస్థులు వెళ్లేందుకు దారి విడిచిపెట్టడానికి ఒప్పుకోవడంతో గొడవ సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, టీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, నాయకులు మల్యాల కిషన్, పోచమ్మల ఐలయ్య, చింతల యాదగిరి, ప్రజలు పాల్గొన్నారు.



డాకూరులో డబుల్‌బెడ్‌రూంల కోసం నిరాహారదీక్ష చేస్తున్న గ్రామస్థులు

## అర్హుల ఎంపికలో అవకతవకలు

### నిజమైన లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలంటూ
### డాకూరులో నిరాహార దీక్ష

**జోగిపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** పేదలకోసం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు ఇవ్వకుండా అనర్హులను ఎంపిక చేశారని, నిజమైన లబ్ధిదారులను గ్రామసభలోనే ఎంపికచేసి అందచేయాలంటూ గురువారం మండల పరిధిలోని డాకూరులో నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కళాలి రమేష్‌గౌడ్, అక్సాన్‌పల్లి పిఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, సాహ సం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాశ్ మాట్లా డుతూ డాకూరు గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పూర్తయి ఏడాదిన్నర అవుతుందని, మొత్తం 104 డబుల్ బెడ్రూంలు నిర్మించారని, ఈ మేరకు వీటికి అర్హుల జాబితాను గతలంలో ఆర్డీవో సమక్షంలో డ్రా తీసి ఎంపిక చేశారని తెలిపారు. అయితే తరువాత జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో జాబితా తారుమారైందని, అనర్హులను జాబితాలో చేర్చి, అర్హులైను తొలగించారని వారు ఆరోపించారు. ఆర్థికంగా పటిష్ఠంగా ఉండి, బంగ్లాలు ఉన్నవారిని అర్హుల జాబితాలో నూతనంగా చేర్చి, నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపిం చారు. ఈ విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బడుగు బల హీన వర్గాలకోసం నిర్మించిన డబుల్ బెడ్రూంలను అనర్హులకు ఇవ్వటం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. కనీసం గ్రామపంచాయతీ పాలకవర్గానికి తెలియకుండా అర్హులజాబితాను రూపొందించటమేంటని వారు ప్రశ్నించారు. కొంతమంది డబుల్ బెడ్రూంల కోసం డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి కైనా ఈ విషయంలో చొరవ తీసుకొని నిజమైన అర్హుల జాబితాను గ్రామసభ నిర్వహించి, అక్కడే ప్రత్యక్షంగా ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్‌ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. నిరాహారదీక్షలో వార్డు మెంబర్లు శ్రీనివాస్‌రెడ్డి, క్రిష్ణ, మల్లయ్య, వీరేశం, ఎంపిటిసి ప్రవీన్‌కుమార్, దళిత సంఘాల నాయకులు సంటో నోళ్ల సంజీవయ్య, మల్లేశం పాల్గొన్నారు.

## అభివృద్ధిపై ప్రశ్నిస్తే ఎంపిటిసి భర్త దౌర్జన్యం

### పదవి భార్యది.. పెత్తనం భర్తది...



వార్డు సభ్యురాలిపై దురుసుగా ప్రవర్తిస్తున్న ఎంపిటిసి భర్త దృశ్యం

**జిన్నారం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మాది అధికార పార్టీ, తమకు ఇష్టం ఉన్న ప్రాంతాల్లోనే అభివృద్ధి పనులు చేస్తాం, అడగడానికి మీరెవరంటూ ఓ ఎంపిటిసి భర్త వార్డు సభ్యులపై దౌర్జన్యానికి దిగిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని సొలక్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. సభలో అభివృద్ధిపనులపై చర్చ కొనసాగుతుండగా వార్డు సభ్యులు జగన్‌రెడ్డి తమ వార్డులో సమస్య రాజ్యమేలుతోందని, డ్రైనేజీ, సిసిరోడ్డులు నిర్మించాలని గతంలోనే పంచాయతీ తీర్మానం చేశారని సభ దృష్టికి తీసుకొచ్చాడు. దీనికి ఎంపిటిసి స్వాతి భర్త ప్రభాకర్‌రెడ్డి కల్పించుకుని వార్డు సభ్యుడిపై అసభ్యకరమైన పదాలను వాడుతూ దౌర్జాన్యానికి దిగాడని జగన్‌రెడ్డి వాపోయారు. సమావేశానికి హాజరయ్యే అర్హత లేకున్నా సభలోకి రావడమే కాకుండా కల్పించుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో చేసిన హామీలను అమలు చేయాలని, చేసిన తీర్మానాలు పరిగణలోకి తీసుకోవాలని కోరిన తనపై దురుసుగా ప్రవర్శించడం తగదన్నారు. ఎంపిటిసి తన ఇంటి చుట్టూ సిసి రోడ్డును నిర్మించుకున్నారని, అభివృద్ధి గ్రామం మొత్తం జరగాల్సి ఉంటుందని గుర్తు చేశారు. అధికార కార్యక్రమాల్లో మహిళా సభ్యుల భర్తలు పాల్గొనడం ఏమిటని ప్రశ్నిస్తూ అధికారులు మౌనం వీడి సభామర్యాదలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు జగన్‌రెడ్డిడిమాండ్ చేశారు.

### ఉద్యమకారుడికి ఉస్మానియా డాక్టరేట్

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పెద్దిరాజుకి ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ పట్టా లభించింది. ఆయన రాజనీతి శాస్త్ర విభాగం నుంచి తెలంగాణ ఉద్యమంలో ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల పాత్ర అనే అంశంపై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొ॥ఎం. కోదండరా ం సార్ వద్ద పూర్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో సైతం పెద్దిరాజు క్రియాశీలకమైన పాత్రను పోషించారు. ఉద్యమ సమయంలో తాండూర్ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులుగా 2007 నుంచి 2009 వరకు పనిచేశారు. అ తర్వాత తెలంగాణ లెక్చరర్స్ ఫోరం, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యాప్తంగా అలుపెరగకుండా తిరుగుతూ వందలాది సభలలో ఉపన్యసించి ఉద్యమ అవశ్యకతను వివరించి ప్రజలన ఉద్యమంలో భాగస్వాములను చేశారు. తెలంగాణ ఉద్యమం రాష్ట్రవరతణ అనే అంశంపై తెలుగు అకాడమీకి పలు పాఠ్యాంశాలను రాశారు. ఉద్యమం తారాస్థాయిలో కొనసాగుతున్నప్పుడు తన వ్యక్తిగత జీవితాన్ని వదిలి 2010 నుంచి ఒకవైపు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జెఏసి కన్వీనర్‌గా మరో వైపు ఉస్మానియా విద్యార్థి నాయకుడిగా చాలా చురుకైన పాత్రను పోషించారు. ప్రస్తుతం గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులుగా పని చేస్తున్నారు. ఇప్పుడు తెలంగాణ ఉద్యమంపై గౌరవ డాక్టరేట్ పట్టాను ఉద్యమాలకు మారుపేరైన ఉస్మానియా యూనివర్శిటీ నుంచి పొందారు.

### వినాయక నిమజ్జనాలకు ఏర్పాట్లు పూర్తి : ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి గురువారం దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. వినాయక నిమజ్జనాల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రధాన చెరువుల వద్ద ప్రభుత్వ శాఖల సమయంతో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బి రాములు గౌడ్, కౌన్సిలర్ శ్రీశైలం యాదవ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ టీఆర్‌ఎస్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, టీఆర్‌ఎస్ నాయకులు ఇంద్రారెడ్డి, సాగర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి : ఎంపిపి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాల తో ముందుకెళ్లాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఏకగ్రాత తో విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు కోసం కలలు కంటారని, ఆశలను వమ్ము చేయవద్దన్నారు. కాగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పట్టణ సర్పంచి సత్యనారాయణ, ఎస్ఐ బాలరాజు, ఎంపీ టీసీ వీణ సుభాష్‌గౌడ్, ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డి, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

## ఎస్టీయూ టీఎస్ వజ్రోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

**-ప్రధాన కార్యదర్శి రాజగోపాల్‌గౌడ్**


గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఎస్టీయూ టీఎస్ 75 వసంతాలు పూర్తియిన సందర్భంగా నిర్వహించుకోబోయే వజ్రోత్సవ వేడు కలు విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాజగోపాల్‌గౌడ్ అన్నారు. గురువారం మెదక్‌లోని వివిధ పాఠశాలల్లో ప్రచార కార్యక్రమం సందర్భంగా రాజగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15న మెదక్‌లోని ద్వారకా గార్డెన్స్‌లో నిర్వహించి వజ్రోత్సవ సభను విజయవంతం చేయాల న్నారు. ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, దిలీప్ కుమార్, జిల్లా బాధ్యులు దేవాజీ అశోక్, నర్సింహరావు, భూపతిగౌడ్, శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, రేఖ, జోషి, సబిత, రజిని పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణను వేగవంతం చేయాలి


మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, సెప్టెంబర్8 ప్రభావార్త:** జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ అధ్యాప కుల క్రమబద్ధీకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని గురువారం విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిలకు హైదరా బాద్‌లో కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు రమణారెడ్డి, సురేష్, శోభన్‌బాబులు కలిసి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణను వెంటనే పూర్తి చేయాలని, సెప్టెంబర్ 13వ తేదీన సుప్రీం కోర్టులో కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు వ్యతిరేకంగా నిరుద్యోగులు వేసిన కేసు బెంచ్ మీదకు వచ్చే అవకాశం ఉన్నందున ఈ లోపే కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణను వేగవంతం చేయాలన్నారు. ఒకేషనల్, డిగ్రీ కాంట్రాక్ట్‌అధ్యాపకుల క్రమబద్ధీకరణ ఫైల్ ఆర్థికశాఖ ఆమోదించేలా చూడాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణను పూర్తిచేయాలని కోరారు. దీనిపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం


పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం దృశ్యం

**వెల్దుర్తి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు హరిరంజన్‌శర్మ, ప్రధాన కార్య దర్శి నవీన్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణకాంత్, జిల్లా బాధ్యులు విజయసేనారెడ్డి, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యా యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలన్నారు. భాషా పండితుల అప్‌గ్రేడేషన్ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నైజాం విముక్త స్వతంత్ర నూతన కమిటీ నియామకం

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** నైజాం విముక్త స్వాతం త్ర్య అమృతోత్సవాల పేరుతో మన హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్ర్య లభించి ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నాటికి 75 వసంతాలు పూర్తవు తున్న సందర్భంగా ఒక సంవత్సరం కాలం పాటు 2022 సెప్టెంబర్ 17 నుండి 2023 సెప్టెంబర్ 17 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం కోసం నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల జిల్లా ఉత్సవ కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం కోసం ఈ కమిటీని రాష్ట్ర ఉత్సవ కమిటీ గురువారం మెదక్ పట్టణంలోని స్థానిక బోరంచమ్మ దేవాలయంలో జిల్లా ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా చోళ పవన్ కుమార్‌ను నియమించడం జరి గింది. అనంతరం జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షులు చోళ పవన్ కుమార్ ప్రకటించారు. ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులుగా సత్యవీర్ స్వామీజీ (నర్సా పూర్), కార్యదర్శిగా మచ్చేంద్రనాథ్ (మెదక్), కోశాధికారిగా పండినాథ్ (రామాయంపేట), ఉపాధ్యక్షులుగా సిరిగే ప్రభాకర్ (మెదక్), సహ కార్యదర్శు లుగా జానకిరామ్ (తూప్రాన్), నరసింహారెడ్డి, (నర్సాపూర్), సభ్యులుగా చరణ్ స్వామిజీ (కౌడిపల్లి), సుంకరి స్వప్న (పాపన్నపేట), శాస్త్రుల మధుశ్రీ (నర్సాపూరన), లింగమూర్తి శర్మ (మెదక్), శ్రీనివాస్ (రామాయంపేట), ముత్యాలు (రామాయంపేట), వింధ్య (మెదక్) ప్రకటించారు.

## మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తాం

**రామాయంపేట మున్సిపాలిటి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపడతామని స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ తెలిపారు. గురువారం నాడు మున్సిపాలిటీలోని రెండవ వార్డు పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరైనందున పనులు చేపట్టేందుకు గాను స్థానిక కౌన్సిలర్ సుందర్‌సింగ్ మరియు గ్రామ పెద్దలతో పనుల విషయమై చర్చించారు. గ్రామంలోని ప్రతి వీధి తిరుగుతూ అవసరమైన సీసీ రోడ్లు, మురికికాలువలు, స్కూల్ భవన రిపేర్‌లకు సంబంధించిన పనులకోసం ప్రణాళికలు తయారు చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద మరియు టియూఐఎఫ్‌డిసి నిధుల కింద మంజూరైన నిధులతో కోమటిపల్లి, కోమటిపల్లి తాండా, రామాయంపేట తాండాకు కూడా వెచ్చి అభివృద్ధి పనులు చేయనున్నామని చైర్మెన్ జితేందర్‌గౌడ్ తెలిపారు.


కోమటిపల్లిలో పనుల విషయంలో చర్చిస్తున్న జితేందర్‌గౌడ్

# వీడిన రంజిత్‌కుమార్ హత్య కేసు మిస్టరీ


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ సైదులు

**మెదక్ అర్బన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** పాత కేసుపై పగ పెంచుకొని బ్రహ్మచారిని రంజిత్ కుమార్ హత్య చేశాడని డిఎస్‌పి సైదులు తెలిపారు. గురువారం మెదక్ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన రాత్రి 7.30 ప్రాంతంలో ఒక యువకుడు చెట్టుకింద పడి పోయినట్లు పోలీసుకులకు సమాచారం అందింది. వెంటనే సీఐ మధు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి జేబులోన్ని ఆధార్‌కార్డు ప్రకారం పిట్లంబేస్‌కు చెందిన రాచపల్లి బ్రహ్మచారిగా గుర్తిం చారు. అక్కడే ఉన్నత మైబైల్‌తో కుటుంబ సభ్యుల కు సమాచారం ఇవ్వగా మృతడి భార్య రాచపల్ల సుమలత ఫిర్యాదు మేరకకు కేసు నమోదు చేసు కొని విచారణ ప్రారంభించారు. ఆమె తెలిపిన అను మానితుల వివరాల ప్రకారం లింగంపేట రంజిత్ కుమార్, నవీన్ కుమార్‌లను విచారణ జరుపు తుండగా రంజిత్ కుమార్ మెదక్‌లోనే ఉన్నాడని తెలుసుకొని విచారణ జరుపగా అతనే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. రంజిత్ కుమార్, నవీన్ కుమార్, మృతుడు బ్రహ్మచారిలు ముగ్గురు కలిసి ఎల్లమ్మ గుడి వెనకాల పొలంలో మద్యం సేవిస్తుండ గా బ్రహ్మచారిపై రంజిత్‌కుమార్ పెద్ద బండరాయి తో తలపై కొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. అతనికి సహకరించిన నవీన్ కుమార్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. రంజిత్‌కుమార్‌పై పోక్సో కేసు బ్రహ్మచారి బంధువు లు 2018లో కేసు విచారణలో ఉంది కాబట్టి ఆ కేసులో రాజీ కుదరకపోవడంతో మనస్సులో పగ పెంచుకొని పథకం ప్రకారం హత్య చేశాడని డీఎస్పీ సైదులు తెలిపారు. కేసును చేధించిన మెదక్ సీఐ మధు, రూరల్ సీఐ విజయ్, రూరల్ ఎస్ఐ మోహన్‌రెడ్డి, కానిస్టేబుళ్లు, పవన్, మహేందర్, రాజులను అభినందించి రివార్డులు అందజేశారు.


చిన్నశంకరంపేట'-జంగరాయి రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఆర్టీసీ బస్సు, ప్రవేటు బస్సు కదలలేని పరిస్థితి

## ఇరుకు రోడ్డు ఇలా - ప్రయాణం ఎలా ?

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట నుండి జంగరాయి వెళ్లె రోడ్డు గుంతలతో పాటు ఇరుకుగా ఉండటంతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు గుండా పెద్ద వాహనాలు ఎదురెదురుగా వస్తే రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఒక వాహనం వెనక్కి మళ్లి ఆగితేనే మరో వాహనం కదిలే పరిస్థితి నెలకొంటుంది. ఈ రోడ్డు చాలా కాలంగా గుంతల మయంగా మారడంతో రోడ్డును నిర్మించాలని ఎంత మొర పెట్టుకున్న సమస్య మాత్రం తిరడం లేదని మూడు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దానికి తోడు రహదారి పూర్తిగా గుంతల మయంగా మారడంతో ప్రయాణం నరకాన్ని చూపిస్తోంది. రహదారిని నిర్మించి, విస్తరించాలని సంబంధిత అధికారులను ప్రయాణికులు,వాహనాదారులు కోరుతున్నారు.

## శివ్వంపేటలో ఘనంగా జరిగిన వినాయకుల నిమజ్జనం

**శివ్వంపేట, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినా యక నిమజ్జనం కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, ప్రముఖ వ్యాపారవేత్త కల్లూరి హను మంతరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జ నం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీ టీసీ సభ్యులు మహేష్‌గుప్త, ప్రముఖ వ్యాపారవేత్త కల్లూరి హనుమంత రావులను ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి ఏట శివ్వంపేటలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ఎంపీపీ అధ్యక్షులు హరికృష్ణ పూర్తి సహాయ సహకారాలు అంది స్తున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఇసుగారి చిన్న నర్సయ్య, వజ్జ శ్రీనివాస్, ఇసుగారి రమేష్, ఇసుగారి అరుణ్, క్యాసని వెంకటేష్, ఇసుగారి చిన్న మల్లేష్, కల్లూరి రాజు తదితరులు ఉన్నారు.

## పత్తి, వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**నిజాంపేట, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** వరిలో బ్యాక్టీరియా ఎండ తెగులును గమనించి యూరియాను ఆపివేయాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ అన్నారు. మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో గురువారం వరి, పత్తి పంటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియాను సిఫారసు చేసిన మేరకే దఫ దఫాలుగా పంటకు వాడుకోవాలన్నారు. అదేవిధంగా బెట్ట పరిస్థితి నుండి పత్తి పంటను కాపాడుకోవడానికి 19:19:19, 17:17:17 లను పై పాటుగా వారానికి రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని తెలిపారు. పత్తిలో రసం పీల్చే పురుగులు గమనించినట్లయితే దాని నివారణకు జిగురు అట్టలు అమర్చినట్లయితే పురుగులు ఈ జిగురు అట్టలకు ఆకర్షితమై చనిపోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే వీటి నివారణకు ఇమిడాక్లోప్రైడ్ మందును పిచికారీ చేయడం వల్ల రసం పీల్చే పరుగులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గణేష్ కుమార్, రైతులు బుచ్చయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జడ్పీటీసీ

**శివ్వంపేట, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** మండలంలో గురువారం జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త పర్యటించారు. మండలంలోని ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాలను వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకు రావాలని వారికి సూచించారు. అదేవిధంగా మండల పరిధిలోని శభాష్‌పల్లి గ్రామానికి వెళ్లి సల్మాన్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహా యం అందజేశారు. అదేవిధంగా అల్లీపూర్ గ్రామానికి చెందిన చింతకాయల మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 8 వేల ఆర్థిక సహాయం అందజేసి, నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఆయన వెంట సర్పంచులు పార్వతి సత్యం, సుగుణ శ్రీనివాస్, శివ్వంపేట సర్పంచి పి. శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, నాయకులు ఖదీర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురేలా కృషి చేస్తాం

**పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ కోవూరి సంగమేశ్వర్**

సంగారెడ్డి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త: జాతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్‌గా కోవూరి సంగమేశ్వర్ నియమితులైనందుకు బిజెపి జిల్లా కార్యదర్శి సారా కృష్ణ, ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్‌లు శాలువ, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోవూరి సంగమేశ్వర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం అన్ని అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతూ రానున్న రోజులలో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేసేలా కృషి చేస్తామన్నారు. ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉండి తన వంతు సహయ సహకారాలు అందజేస్తానన్నారు. నాపై నమ్మకంతో పార్లమెంట్ జాయింట్ కన్వీనర్‌గా నియామించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా పెద్దలకు, నియోజకవర్గం, పట్టణ, మండల, గ్రామాల బిజెపి పార్టీని అన్ని విధాలుగా కృషి చేస్తానని జాయింట్ కన్వీనర్‌గా కోవూరి సంగమేశ్వర్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుమాధవ్, నాయకులు శివరాజ్‌పాటిల్, కిసాన్ మోర్చ మాజీ రాష్ట్ర కార్యదర్శి తోట చంద్రశేఖర్, శ్రీశైలం యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్ సత్యనారాయణ, ఓబిసి మోర్చ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబదాస్, మండల అధ్యక్షులు కృష్ణగౌడ్, బిజెసి సభ్యులు, పట్టణ ప్రధాన కార్యదర్శి సతీష్, మండల బిజెవైఎం అధ్యక్షులు అంజియాదవ్, బ్రహ్మానందంరెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీతోనే ప్రజల రాజ్యం : లక్ష్మీనారాయణ

**కొండాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** బీజేపీతోనే ప్రజల సంక్షేమం సాధ్యపడుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఎండల లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం కొండాపూర్ మండలంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రజా గోస బీజేపీ భరోసా బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గిర్మాపూర్, తొగార్పల్లి, కొండాపూర్, దొబ్బకుంటలో నర్పిహించారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు ఎండల లక్ష్మీనారాయణ,రాష్ట్ర అధికారిప్రతినిధి కట్టా సుధాకర్, జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎనిమిదేళ్లలో తెరాస పాలనలో ప్రజలు అరిగోస పడుతున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా సంక్షేమ రాజ్యం నడుపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిగిత్యాల ఇంఛార్జి చంద్రశేఖర్, పార్లమెంట్ కన్వీనర్ సంగమేశ్వర్, నెమలి కొండ వేణుమాధవ్, కొండాపూర్ జగన్, రాజేశ్వర్ రావు దేశ్‌పాండే, దయాకర్ రెడ్డి, హన్మంత్‌రెడ్డి, నర్సారెడ్డి, మండల అధ్యక్షులు సాయికుమార్, శంకర్, ప్రతాప్, రాములు, వాసు, తూర్పు వెంకటేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## వీర సావర్కర్ గణేష్ మండలి వద్ద అన్నదానం

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఎన్‌డీవై కాలనీ వీర సావర్కర్ గణేష్ మండలి వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువార అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాలనీ కమిటీ సభ్యులు వెంకటేష్‌గౌడ్, మల్లేష్‌యాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం విఘ్నేషునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్ రాగి వనజ అశోక్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గద్దం శ్రీనివాస్, కొండ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సందీప్ రమాకాంత్, కాలనీ కమిటీ అధ్యక్షులు దత్తాత్రేయ కులకర్ణి, గౌరవ అధ్యక్షులు మాణిక్య, కార్యదర్శి సంపత్ రణదీవే, సభ్యులు నర్సింగ్‌రావు, భూపతిగౌడ్, సంతోష్, మురళి, సాయి, రమేష్‌గౌడ్, నవీన్, రవిరెడ్డి, నర్సింహరాజు, సాగర్, రాహుల్, రాజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీసోమే శ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడు ఘనంగా పూజలందుకోని గంగమ్మతల్లి ఒడి చేరుకున్నాడు. తొమ్మిది రోజులు భక్తులచే ఘనంగా పూజ లందుకున్న వినాయకుడి విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఉంచి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. చిన్నశంకరంపేట గ్రామంలో ఊరేగించిన అనంతరం చెరువు లో నిమజ్జనం చేశారు. అలాగే మండల పరిధిలోని పలు గ్రామాలలోని మండ పాలలో కొలువుదీని గణనాథుడు తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహిం చిన అనంతరం అలంకరించిన ప్రత్యేక వాహనాలలో వారి వారి గ్రామాలలో ఊరేగించిన తరువాత చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాజిరెడ్డి, ఉప సర్పంచి జీవన్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు కోడూరి రమేష్‌గౌడ్, లక్ష్మాగౌడ్ పాల్గొన్నారు.

## గణనాదుడికి పూజలు, అన్నదానం

**నర్సాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పట్టణంలోని శివాలయం వద్ద శివ సేనా యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద గురువారం నాడు గణనాథుడికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిం చారు. నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, మున్సిఫల్ కమీషనర్ చాముండేశ్వరి పాల్గొని గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగాయిపల్లి గోపి, రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్. ప్రధానకార్యదర్శి సంగసాని సురేశ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు వినోద్ కుమార్, శివ్వంపేట మండల బిజెపి అధ్యక్షులు నల్ల రవిగౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటవస్తువుల పంపిణీ

**-దాతను సన్మానించిన ఉపాధ్యాయులు**

**పాపన్నపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని గాజుల గూడెం పాఠశాలకు ఆటవస్తువులను పంపిణీ చేశారు. కొల్చారం మండల పరిధిలోని సంగయ్యపేట గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దీక్షిత్‌రెడ్డి 30వేల రూపాయల విలువ గల ఆట వస్తువులను అందచేశారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దాత అందించిన ఆటవస్తువులతో ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య ఆటలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సందీప్, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

**18 సంవత్సరాలు నిండిన వారందరూ...**

## ఓటల్ లిస్టులో నమోదు చేసుకోవాలి...

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు లిస్టులో తమ తమ పేర్లను నమోదు చేసుకోవాలని మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు కౌన్సిలర్ దేమె యాదగిరి అన్నారు. గురువారం నాడు వార్డు పరిధిలో ఆధార్ కార్డుకు ఓటర్ ఐడి అనసంధానం విషయంలో ప్రజలకు అధికారులతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డులోని మహిళా సంఘం ప్రతినిదులు ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కౌన్సిలర్ దేమె యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల వర్గాల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. ఓటర్ ఐడిని వెంటనే ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పి స్వాతితో పాటు వార్డుకు చెందిన మహిలు పాల్గొన్నారు.

## నేడు శ్రీజగదంబ భవాని మాత నవరాత్రి దీక్షలు

**కంగ్టి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సమస్త బంజార సోదరులు జై జగదంబ భవాని మాత నవరాత్రి దీక్షకు నేడు శుక్రవారం దీక్షలు ప్రారంభించడం జరుగుతుంది.కార్యక్రమానికి బాబుసింగ్ మహారాజ్ ముకుంద నాయక్ తాండకు వచ్చి దీక్షను ప్రారంభించడం జరుగుతుందని, దీక్షను 21 రోజులపాటు చేసి, మహారాష్ట్రాలోని పొరదేవి అమ్మవారి ఆలయానికి చేరుకొని దీక్షను విరమింప చేసుకోవాలని మహారాజ్ అన్నారు. అదేవిధంగా బంజార ధర్మ గురువు తపస్వీ రామరావు మహారాజ్ వారి కోరికమేరకు ఆయా బంజార సోదరి, సోదరిమణులు గతంలో ఆయన సూచించిన మార్గంలో ఈ దీక్షలు చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలని, చేదు వ్యాసనాలకు దూరంగా ఉండాలని, నిత్యం మనిషిగా ఉండే మనిషి 21 రోజులపాటు భవాని మాల ధరించుకొని పవిత్రంగా ఉండి, ప్రతి ఒక్కరి కోరికలు కోరుకొని నిత్యం దైవమార్గంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం 6:35 నిమిషాలకు భవాని మాలలు ధరించి పూజలో పాల్గొనాలని ముకుందనాయక్ తాండ భిక్కు పూజారి, గోవింద్ మహారాజ్‌లు ఆయా తాండల నాయక్, కారోబారి, సర్పంచ్‌లు తమ తాండవాసులైన భవాని భక్తులకు ప్రేరణ కల్పించి ప్రతి ఒక్కరు దీక్షను తీసుకోవాలనే సందేశాన్ని ఇవ్వాలని ఆయన బంజార సోదరులకు సూచించారు.

## అనారోగ్యంతో బ్రాహ్మణ సంఘం జిల్లా నేత...

## దోర్బల దిగంబర శర్మ మృతి

**రామాయంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రామాయంపేట పట్టణానికి చెందిన పురోహితుడు, జిల్లా బ్రాహ్మణ సంఘం మాజీ కోశాధికారి దోర్బల దిగంబర శర్మ (80) మృతిచెం దారు. హైదరాబాదులోని అతని కుమారిని ఇంట్లో దిగంబర శర్మ మృతి చెందగా ఆయన భౌతికకాయాన్ని గురువారం నాడు ఉదయం రామాయం పేటకు తీసుకువచ్చారు. ఎన్నో సంవత్సరాల నుండి రామాయంపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఆయన పూజలు చేస్తూ ఈ ప్రాంతంలో మంచి పేరు సంపాదించుకున్నారు. దిగంబర శర్మ మరణ వార్త తెలుసుకున్న ప్రజలు భౌతికకాయం వద్దకు చేరుకొని నివాళులు అర్పించారు. స్థానిక మల్లెచెరువు సమీపంలో కుటుంబ సభ్యులు ఆయన దహన సంస్కారాలు నిర్వహించారు. దిగంబర శర్మ గతంలో రామాయంపేట తాలూకా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా, జిల్లా సంఘానికి పలుమార్లు కోశాధికారిగా పనిచేశారు.


వినాయకునికి 108 రకాల నైవేద్యాలను సమర్పిస్తున్న దృశ్యం

## గణేషునికి 108 రకాల నైవేధ్యాలు సమర్పణ

**వెల్దుర్తి, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కోమటిపల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం వినాయకుడికి 108 రకాల నైవేద్యా లను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు విశేష పూజలు నిర్వహించారు. మంగళ హరతుల పాటలతో గణేషుడి మండపం మార్మోగింది. పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్‌గుప్త, సురేష్, హరిబాబుల మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ శోభయాత్రలు, నిమజ్జనాలు


వినాయక విగ్రహాల శోభాయాత్ర దృశ్యం

**కొల్చారం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాజిపల్లి, కొంగోడ్, వరిగుంతం, రాంపూర్, సంగాయిపేటలలో తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకులకు గురువారం శోభయాత్రలు, నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. వినాయకులకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా గ్రామాలకు చెందిన వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ట్రాక్టర్లపై ఉంచి ప్రధాన వీధుల గుండా యువకుల నృత్యాలు, బ్యాండ్ మేళాల మధ్య ఊరేగింపు నిర్వహించి, సమీప చెరువుల్లో నిమజ్జ నం చేశారు. అప్పాజిపల్లిలో జై దుర్గా భవాని వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డూ వేలంపాట నిర్వహించగా తిమ్మక్కపల్లి గోపాల్ రూ. 16 వేలకు సొంతం చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రతిష్టించిన గణనా ధులు నవరాత్రులు పూజలందుకొని తొమ్మిదవరోజున నిమజ్జనానికి తర లాయి. శివాలయంలో, ధర్మశాల వద్ద, ముదిరాజ్ సంఘం, ఎన్‌జివోస్ కాలనీ, రెబల్ యూత్, బస్టాండ్ హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన గణనాధులను అలంకరించిన వాహనాల్లో నిమజ్జనానికి తరలించారు. డప్పుచప్పుళ్ళ, బాజభజంత్రీల మధ్య గణపతుల ముందు నృత్యాలు, భజ నలు, ఆటలు ఆడుతూ, పాడుతూ పాడుతూ స్థానిక రాయరావు చెరువులో నిమజ్జనానికి తరలించారు. మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, మున్సిపల్ కమీషనర్ చాముండేశ్వరి అధ్వర్యంలో రాయరావు చెరవు వద్ద ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. సిఐ షేక్ లాల్ మధార్, ఎస్ఐ గంగరాజుల అధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

**రుస్తుంపేట గ్రామంలో...**


రుస్తుంపేట గ్రామంలో ఒకేసారి చెరువులో నిమజ్జనానికి తరిలిన గణనాథులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండలపరిధిలోని రుస్తుంపేట గ్రామంలో ప్రతిష్టించిన గణనాధులు తొమ్మిదవ రోజున నిమజ్జనానికి తర లాయి. మండపాల వద్ద గణనాధులను భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన అనం తరం అందంగా అలంకరించిన వాహనాల్లో నిమజ్జనానికి తరలించారు. గ్రామంలోని యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు కలసి డప్పుచప్పుళ్ళ, బాజభజంత్రీల మధ్యన ఒక్కో గణపతుల ముందు నృత్యాలు, భజనలు, ఆటలు ఆడుతూపాడుతూ పాడుతూ స్థానిక చెరువులో నిమజ్జన చేయడం జరిగింది.సిఐ షేక్ లాల్ మధార్, ఎస్ఐ గంగరాజులు గణనాదుల పూజల్లో పాల్గొన్నారు. కాగా తమ సిబ్బందితో ఈ నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అల్లర్లు, అలజడులు జరుగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యాక్రమంలో గ్రామ సర్పంచ్ విజయబాస్కర్‌రాజు, ఎంపిటిసీ గుర్రాల లక్ష్మి అశోక్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, కాంగ్రెస్ మండల అద్యక్షులు గుర్రాల మల్లేశం,గ్రామ నాయకులు శంకర్, పంబళ్ళ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గేలా చూడాలి



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి కాలేఖ్

**నర్సాపూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని శంషాబాద్‌లో ఈ నెల 4 నుండి 7 వరకు జరిగిన సిపిఐ రాష్ట్ర 3 వ మహసభలో మెదక్ జిల్లా సిపిఐ కార్యదర్శి టిఎం కాలేఖ్ పాల్గొ న్నారు. ఈసందర్భంగాఈ మహసభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విదానాలపై ధ్వజమెత్తారు. సిపిఐ పార్టీ అధ్వర్యంలో భూపోరాటాలు చేసి భూమిలేని పేదలకు పంచిపెట్టిన చరిత్ర ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాల పై వత్తిడి తెచ్చి డిజీల్, పెట్రోల్, నిత్యవసర వస్తు ధరలను వెంటనే తగ్గించి, ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదల అందేలా చేసేందకు, వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ మేరకు ఈ మహసభలో సిపిఐ జాతీయ నాయకుల అధ్వర్యంలో పలు తీర్మాణాలు చేశారని సిపిఐ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్ తెలిపారు.

## కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె

**కొల్చారం, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు అబ్బాస్ అన్నారు. గురువారం నాటికి వీఆర్ఏల సమ్మె 46వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. వీఆర్ఏలకు పే స్కేల్, అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు, 55 ఏళ్లు నిండిన వారి వారసులకు ఉద్యోగాలను కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో వీరేఏలు శివ్వయ్య, రామయ్య, అంజయ్య, సత్తయ్య, భూమవ్వ, శివ్వయ్య, నర్సింలు, రాజు, గంగస్వామి ఉన్నారు.

## ఢీకొన్న రెండు బైకులు.. ఒకరి మృతి

**చౌటకూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రెండు బైకుల ఢీకొన్న సంఘట నలో ఒక వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం మండలంలోని శివంపేట మంజీరా వెంతెనపై చోటు చేసుకుంది. పుల్కల్ ఎస్ఐ గణేశ్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నాందేడ్-అకోలా 161వ జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో బొమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బైరు దుర్గేష్ అక్కడికి అక్కడే మృతి చెందగా బైక్‌పై ప్రయాణిస్తున్న మహిళకు తీవ్ర గాయాలు కాగా మరో వ్యక్తి పరిస్థితి విషమంగా మారిందన్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తులు నారాయణఖేడ్ మండలంలోని సంజీవరావుపేటకు చెందిన వారిగా గుర్తించామన్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు.

## రాహుల్‌గాంధీ పాదయాత్రతో పార్టీకి పూర్వ వైభవం

**బెజ్జంకి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి జమ్మూకాశ్మీర్ వరకు చేపట్టిన 3,570 కిలోమీటర్ల భారత్ జోడో పాదయాత్రతో కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్రకు సంఘీ భావంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం నుంచి బెజ్జంకి మండలం వరకు నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో విసిగిపోయిన ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, శానగుండ శ్రవణ్, ఒగ్గు దామోదర్, పులి కృష్ణ, దోనె వెంకటేశ్వరరావు, మానాల రవి, మచ్చ కుమార్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులకు పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు



బిజెపి నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తిని సన్మానిస్తున్న దృశ్యం

**కోహెడ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా నెలకొల్పిన గణనాథులను గురువారం హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని బత్తులవానిపల్లిలో గణనాథున్ని దర్శించుకొని పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులు ఆయనను శాలువాలతో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బస్వాపూర్, తంగళ్లపల్లి గ్రామాల్లో ప్రతిష్టించిన వినాయకులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన శ్రీమంతుల వరలక్ష్మీ కుటుంబీకులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు గాజుల వెంకటేశ్వర్లు, గాజుల రవీందర్, బండారి నరేష్, కందుకూరీ రాములు, నిరాటి అనిల్, బత్తుల రాములు, బత్తుల నరేష్, బత్తుల వానిపల్లి, బస్వాపూర్ గ్రామ నాయకులు నవీన్‌చారీ, కౌడిక కిష్టరెడ్డి, గిరిధర్, సురేష్, కిషన్, బానోతు సురేష్, భాస్కర్, బ్రహ్మం, శ్రీనివాస్, పిల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట



మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలైన విద్యుత్, నీటి పారుదలకు ప్రాజెక్టులు, పెట్టుబడి కోసం రైతుబంధు, ఎవరైనా రైతు ఆకస్మిక మరణం చెందితే రైతు బీమా, నాణ్యమైన పంటల సాగుకోసం ప్రతి గ్రామానికి విస్తరణాధికారిని నియమించడం జరిగిందని ఎఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణ, ఎంపిపి ఉపాధ్యక్షులు పోలీసు రాజులు, టిఆర్ఎస్ నాయకులు సూకురి లింగంలు అన్నారు. గురువారం ఎఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిఎం కెసిఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు పక్షపాతిగా నిలుస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు వృద్దులకు రూ. 2 వందల పింఛన్ ఇస్తె సిఎం కెసిఆర్ అసరా పథకం పేరిట రూ. 2 వేలు ఇస్తున్నారని గుర్తు చేశారు. పేదల సంక్షేమానికి అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్న టిఆర్ఎస్ సర్కారుకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలన్నారు. మాజీ ఎంపిటిసి గొట్టం భైరయ్య, మజ్జిగ నరోత్తంరెడ్డి, గొట్టం రాధాకిషన్, గడ్డం జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



స్వచ్ఛ గురుకుల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎంసి సభ్యులు

**హుస్నాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మార్త అన్నారు. గురువారం కస్తూరిబా కాలనీలోని గురుకుల బాలికల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ గురుకులల కార్యక్రమం నాలుగో రోజు ఎస్ఎంసి కమిటీ చైర్మెన్ ఎలుకయ దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవయ్య ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సరిత, పిఈటి దీపారెడ్డి, ఎస్ఎంసి వైస్ చైర్మెన్ స్వప్న, శ్రీనివాస్, సభ్యులు సుధాకర్, ఎల్లయ్య, ఆంజనేయులు, మోహన్, స్వామి, జ్యోతి, లక్ష్మన్, అజయ్, మహేందర్ పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే తల్లిబిడ్డలు క్షేమం

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకుంటేనే తల్లిబిడ్డలు క్షేమంగా ఉంటారని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ బజార్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన జాతీయ పోషకాహార వారోత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరైన వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తల్లి బిడ్డల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో బలమైన ఆహారం పంపిణీ చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ గర్భిణీ మహిళలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోజు రమాదేవి రవిందర్, స్వర్ణలత, చిత్తారి పద్మ, వాల సుప్రజ నవీన్‌రావు, భాగ్యరెడ్డి, రాజు, పున్న లావణ్య సది, సిడిపివో జయశ్రీ పాల్గొన్నారు.

## కేరళ స్కూల్‌లో ఘనంగా ఓనం వేడుకలు

**హుస్నాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం కేరళా సాంప్రదాయ వేడుక అయిన ఓనం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులతో పూక్కలంను పూలతో అలంకరించి దాని చుట్టు కేరళా ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ కేరళా రాష్ట్రంలో పెద్ద సాంప్రదాయ వేడుక ఈ ఓనం అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్‌తో పాటు కేరళా టీచర్లు గాయత్రి, స్మిత, అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేరళ పాఠశాలలో ఓనం వేడుకల దృశ్యం

# రాహుల్‌గాంధీ పాదయాత్రకు విశేషస్పందన

**హుస్నాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం మతతత్వ శక్తుల్ని రెచ్చగొటి దేశాన్ని విచ్చిన్నం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన జూడో యాత్రకు సంఘీభావంగా ప్రవీణ్‌రెడ్డి పార్టీనాయకులతో కలిసి హుస్నాబాద్ మండలంలోని పందిల్ల నుండి పోతారం ఎస్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్బంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గట్టేందుకే రాహుల్‌గాంధీ జూడో యాత్ర చేపట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో మమేకం కావడానికే రాహుల్ గాంధీ జూడో పేరుతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారని కుల, మతాలకు అతీతంగా ఆయన చేస్తున్న యాత్రకు ప్రజల నుండి విషేశ ఆదరణ వస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మతాలను రెచ్చగొడుతూ గొడవలు సృష్టించడంతోపాటు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని విమర్శించారు.



మాట్లాడుతున్న ప్రవీణ్‌రెడ్డి

వచ్చే ఎన్నికల్లో మతాల, కులాల మధ్య చిచ్చులు పెట్టే పార్టీతో పాటు ఇచ్చిన హామీలు అమలు చేయని టిఆర్ఎస్ ప్రభుత్వాలను వీడి కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చుకోవాల్ని బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్యతో పాటు హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, నాయకులు బురుగు కిష్టస్వామి, వెన్న రాజు, చింతకింది శంకర్, పున్న సత్తయ్య, శనగరం పర్శరాములు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తాం

### ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని శుభం గార్డెన్‌లో కొత్తగా మంజూరైన ఆసరా పింఛన్ల మంజూరు పత్రాలతో పాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హుస్నాబాద్ మండలంలో ఇదివరకు 3585 మంది లబ్దదారులకు రూ. 78,62,60 పెన్షన్లు వచ్చేవని, నూతనంగా 525 మందికి మంజూరయ్యాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 50 లక్షల మందికి ఆసరా పింఛన్లు అందిస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 57 సంవత్సరాలు నిండిన వారందరికి రూ. 2016 పెన్షన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా అర్హత ఉండి పించన్ మంజూరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

కాని వారు ఈ నెల 31వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం 27 మందికి ఆయన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు విలువ రూ 27లక్షల మూడు వేల 132 లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి లకావత్ జడ్పి వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తోడేటి రమేష్, మల్లయ్య, గంగం మధుమోహన్‌రెడ్డి, బత్తిని సాయిలు, వంగ విజయ లక్ష్మి వెంకటరామిరెడ్డి, లావుడ్య స్వరూపలింగా నాయక్, దుండ్ర భారతి యాదగిరి, తరాల లత మహేందర్, ఎంపిటిసిలు శ్రీనివాస్, బాణాల జయ లక్ష్మి, మార్కెట్ చైర్మెన్ కాసర్ల అశోక్‌బాబు, మాజీ మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, హుస్నాబాద్ తహశీల్దార్, డిటి మహేష్, ఆర్ఐ రాములు, ఎంపిడివో అనిత పాల్గొన్నారు.

## గ్లోబల్ చేంజ్ మేకర్ అవార్డుకు అలయెన్స్ గవర్నర్ అంజయ్య ఎంపిక

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** భారత స్ఫూర్థి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండిపెండెన్స్ ఇంటర్నేషనల్ ఇండియన్ యూత్ డే సంబరాల్లో భాగంగా 75 సంవత్సరాల స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో హుస్నాబాద్‌కు చెందిన అలయన్స్ క్లబ్ ఇంటర్‌నేషనల్ గవర్నర్ మోర అంజయ్యకు నేషనల్‌గ్లోబస్ చేంజ్ మేకర్ అవార్డుకు ఎంపికైనట్లు ఇండియన్ స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ చైర్మెన్ డాక్టర్ ఆకుల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డు ప్రదానోత్సవం నేడు(శుక్రవారం) హైదరాబాద్‌లోని ఎన్టిఆర్ ఆడిటోరియంలో అతిధుల సమక్షంలో అందజేయడం జరుగుతుందన్నారు.

## సౌండ్ సిస్టం బహూకరించిన ఎంపిటిసి

**అక్కన్నపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** మండలంలోని నందారం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంబేద్కర్ కాలనీలోని ఏర్పాటు చేసిన వినాయక మండపానికి సౌండ్ సిస్టం కావాలని స్థానిక ఎంపిటిసి లింగాల శ్రీనివాస్‌ను అడగగా వెంటనే స్పందించిన ఆయన గురువారం రోజున వారికి సొంత ఖర్చులతో సౌండ్ సిస్టం కొని వారికి అందజేశారు. అనంతరం మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగాల ఎల్లయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు సాయన్న, గంగయ్య, ఆర్టీఐ అక్కన్నపేట మండల అధ్యక్షుడు లింగాల ప్రవీణ్‌తో పాటు పాల్గొన్నారు.

## మున్సిపల్ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించండి

**హుస్నాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మున్సిపల్ అవినీతిపై హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ విచారణ జరిపించాలని శివసేన పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ అయిలేని మల్లిఖార్జునరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో అధికార పార్టీ నాయకులే అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేస్తూ ప్లాట్లు ఏర్పాటు చేసి మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన ఎమ్మెల్యే మున్సిపల్‌పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## పార్టీని మరింత బలోపేతం చేయాలి

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను హైదారాబాద్‌లో గురువారం డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై చర్చించినట్లు బొమ్మల యాదగిరి తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేయాలని మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారని తెలిపారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం తప్పనిసరి : సర్పంచ్

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఎదగాలంటే పోషకాహారం తప్పనిసరి అని రుద్రారం సర్పంచి లక్ష్మణ్ తెలిపారు. గురువారం మండల పరిధి రుద్రారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలలో పాల్గొన్నారు. పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం కోసం పోషకాహారం అవసరం అని, పౌష్టికహారం వలన పుట్టబోయే బిడ్డ క్షేమంగా ఉంటారని, ఆకు కూరలు, పండ్లు, తీసుకున్నట్లయితే పోషక పదార్థాలు సమృద్ధిగా అంది తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ హెల్త్ సూపర్‌వైజర్, ఉప సర్పంచి ప్రసాద్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేష్ శెట్కార్, సభ్యులు సంజీవరెడ్డి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**

ప్రజల్లో మత విద్వేశాలను రెచ్చగొడుతూ బీజేపీ పబ్బం గడుపుకుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ శెట్కార్, సభ్యులు సంజీవరెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు మద్దత్తుగా గురువారం నాడు పెద్దశంకరంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కోలపల్లి నుండి దానంపల్లి వరకు నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష నాయకులపై ఉసిగొలుపుతూ మోదీ ప్రభుత్వం వేదిస్తుందని విమర్శించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కూడా అక్రమ కేసులు బానాయించి, విచారణ పేరిట వేదించడం బీజేపీ నితిమాలిని రాజకీయాలకు నిదర్శణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతులకు రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇంటికో ఉద్యోగం లాంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో పోలీసులు టీఆర్ఎస్ పార్టీ తొత్తులుగా వ్యహరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాణి శంకరమ్మ భూములను తిరిగి పేదలకు ఇస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూధన్, నాయకులు జనార్ధన్, రాజేందర్ గౌడ్, నారా గౌడ్, జైహింద్‌రెడ్డి, సాయిరెడ్డి, సంగమేశ్వర్, గంగారెడ్డి, జహంగీర్, ముసాపేట సర్పంచ్ అంజిరెడ్డి, ఎంపీటీసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి గోదావరిఅంజిరెడ్డి పూజలు

### సాయినగర్ కాలనీలో మహా అన్నదానం

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**

వినాయక నవరాత్రులను పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర నాయకులు సి గోదావరిఅంజిరెడ్డి దంపతులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రాపురం పట్టణం సాయినగర్ కాలనీ సాయి బాబా దేవాయంలో ప్రతిష్టించిన మట్టి గణపతికి గురువారం వారు పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరిఅంజిరెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సారి కూడా పర్యావరణ పరిరక్షణంలో భాగంగా మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. 9న శుక్రవారం సాయంత్రం 5:30 నిమిషాలకు లడ్డు వేలంపాట నిర్వహిస్తున్నట్లు, అనంతరం గణేష్ నిమజ్జనం ఉంటుందన్నారు. అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కాలనీ గౌరవధ్యక్షులు దేవేందర్‌రెడ్డి దంపతులు, కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు పెంటారెడ్డి, జైపాల్‌రెడ్డి, నారాయణ, సత్యనారాయణ, రాంబాబు, నారాయణ, నరసింహారెడ్డి, జగన్ గౌడ్, రమేష్ గుప్తా, భాస్కర్, బాబురావు, వీరారెడ్డి, వాసు, వినాయక అర్గనైజేషన్ కమిటీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న వినాయక నిమజ్జనాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని అయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఆది దేవుడైన వినాయకుడికి తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన భక్తులు ఘనంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్‌లో రాష్ట్ర అర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు స్వగృహంలో ఏర్పాటు చేసిన (వరసిద్ది వినాయకుడు)బొజ్జ గణపయ్య నవరాత్రోత్సవాలు ముగించుకుని నిమజ్జనానికి తరలివెళ్లారు. అందంగా అలంకరించిన వాహనంపై విద్యుత్ కాంతుల మధ్య విగ్రహాన్ని శోభాయాత్ర నిర్వహిస్తుండగా అడుగడుగున మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. శోభాయాత్రలో మహిళల బోనాల నృత్యాలు, కోలాటాలు, పులివేషాలు, చిందు కళాకారుల వేషాధరణలు, చిరుతల కళాకారుల నృత్యాలు, ఒగ్గు కళాకారుల డోలు చప్పుళ్ల ఎంతగానో అకట్టుకున్నాయి. డప్పు చప్పుళ్లు, బ్యాండ్ వాయిద్యాల మధ్య యువకులు, మహిళలు, చిన్నారుల, నృత్యాలు చూపరులను అకట్టుకున్నాయి. శోభాయాత్రలో టిఆర్ఎస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు కడవెర్గు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, వెంకట్, మెరుగు మహేష్ తదితరులు నృత్యాలు చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు తగు చర్యలు చేపట్టారు. ముందు జాగ్రత్తగా కోమటి చెరువు వద్ద గజ ఈతగాళ్లను నియమించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు.





మంత్రి స్వగృహంలో ఏర్పాటు చేసిన వరసిద్ది వినాయకున్ని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం, బోనాలతో కోలాటం అడుతున్న మహిళలు

## విద్యార్థులకు నోట్ బుక్స్ ప్యాడ్ల పంపిణీ

**కొమురవెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రసులాబాద్ ఎంపిపిఎస్ విద్యార్థులకు అందె విజయ్‌కుమార్ అంగ్ల ఉపాధ్యాయుడు తన జన్మదినం సందర్భంగా గురువారం విద్యార్థులకు నోట్‌బుక్స్, ప్యాడ్లు, కంబాక్సులు, టేబుల్ బుక్స్‌ను బహుకరించారు. నేటీ పిల్లలు రేపటి భావి భారత నిర్మాతలుగా వెలుగొందాలని అయన పేర్కొన్నారు. భారత కీర్తిని నలు దిశలా వ్యాపింప చేయాలని అశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్, ప్రధానోపాధ్యాయులు హరీష్, అందె అమల, ఎస్ఎంసి చైర్మన్ ఎర్రోళ్ల సుదర్శన్, నవజీవన్, సరిత, అంగన్‌వాడీ టీచర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొమురవెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన ఎండి.బాబుమియా గురువారం అకస్మాత్తుగా మరణించడంతో టిపిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఫోన్‌లో పరామర్శించి ఓదార్చారు. అనంతరం గ్రామాల నాయకుల చేత అర్థిక సహాయం అందజేశారు. ఎం.డి.బాబుమియా మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. 40 ఏళ్లుగా బాబుమియా పార్టీ కోసం ఎంతో కష్ట పడ్డారని తెలిపారు. కాగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగే గురువయ్యగౌడ్, నాగమల్ల శ్రీనివాస్, మల్లం బాలయ్య, కాయిత మోహన్ రెడ్డి, జనగామ శ్రీకాంత్, దండు నర్సింలు, గొల్ల మల్లయ్య, ఎర్రుల కృష్ణ, సత్తయ్య, రమేష్, లింగం బాధిత కుటుంబీకులను పరామర్శించారు.

## సమస్యలు పరిష్కరించాలని స్వామి వారికి ముడుపు కట్టిన విఆర్ఎలు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో విఆర్ఎలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా సిఎం కెసిఆర్ మనస్సు మార్చాలని కోరుతూ ముడుపు కట్టారు. చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళ్‌మిట్ట మండలాలకు చెందిన విఆర్ఎలు గురువారం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని స్వామివారికి మొక్కుకున్నారు.

## మల్లన్న సన్నిధిలో మహా అన్నదాన పూజ కార్యక్రమం

**కొమురవెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో గణపతి నవరాత్రోత్సవాలలో భాగంగా గురువారం గంగరేణు చెట్ల వద్ద మహా అన్నదాన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహా అన్నదాన పూజ కార్యక్రమాన్ని అలయ ఈఓ బాలాజీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవో అంజయ్య, సూపరింటెండెంట్ నీల శేఖర్, అలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**మర్కుక్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** సిఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్ అన్నారు. గురువారం దామరకుంట గ్రామానికి చెందిన గడ్డం యాదగిరి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంత్రి హరీశ్‌రావు సహకారంతో మంజూరైన రూ.60వేల చెక్కును స్థానిక సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్యతో కలిసి లబ్దిదారునికి అందజేశారు. వీరితో పాటు ఆత్మ కమిటీ డైరెక్టర్ గడ్డం రాంచంద్రం, టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, నాయకులు వనం సంతోష్, రవిగౌడ్‌లు ఉన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

**మర్కుక్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు టిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్యముదిరాజ్ తన సొంత ఖర్చుతో క్రీడాకారులకు స్థానిక సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌తో కలిసి క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయికి వెళ్ళే విధంగా మావంతు కృషి చేస్తామని, ఈ సందర్భంగా రూ.20వేల ఖర్చుతో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాపొల్ల రాజు, వాలీబాల్ టీం కెప్టెన్ సంతోష్, కోచ్ ప్రవీణ్, యూత్ అధ్యక్షుడు చింటు, మర్కుక్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, ర్యాకం స్వామి, శివకుమార్, శ్రీకాంత్‌గౌడ్, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న ఎంపిపి, జెడ్‌పిటిసి

**మర్కుక్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామంలో గణపతి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గణేషునికి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, నాచారం చైర్మన్ హరివంతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసన్నసుధాకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు రాంరెడ్డి, సిద్దిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**వర్గల్, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):** సిఎం సహాయనిధి పేదలకు వరం అని వర్గల్ మండల జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వేలూరి వెంకట్‌రెడ్డిలు పేర్కొన్నారు. వర్గల్ గ్రామానికి చెందిన వడ్డెర నర్సింలు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.60 వేల చెక్కు మంజూరు కాగా గురువారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు పేదలకు అన్ని విధాలుగా సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వడ్డెర నర్సింలు కుటుంబ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు మురళిగౌడ్ పాల్గొన్నారు.

## యాత్రల పేరుతో ప్రజలన మోసం చేస్తున్న బిజెపి

**బెజ్జంకి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్దిపొందేందుకు బిజెపి ప్రజల పట్ల కపట ప్రేమనను ఒలకబోస్తుం దని టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు బిగుల్ల మోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో అయన మాట్లాడారు. ప్రధాని మోడీ దేశాన్ని ప్రైవేటు పరం చేస్తూ ఖజానాను ఖాళీ చేస్తుంటే రాష్ట్ర నాయకులు మాత్రం దేశాన్ని అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ యాత్రల పేరుతో రాష్ట్ర ప్రజలను తప్పు దోవపటిస్టున్నారని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఎన్నో అభివృద్ధి పథకాలను బిజెపి పాలిత ప్రాంతాల్లో అమలు అయ్యేలా మోడి వద్ద యాత్రలు చేయాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్యుల జీవితాలతో చెలగాటం అడుతున్న బిజెపికి రానున్న ఎన్నికల్లో తగిణ గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## హరితహారం మొక్కలను మేపిన గొర్రెకాపరులకు జరిమాన

**బెజ్జంకి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** హరితహారం మొక్కలను మేపినందుకు గొర్రెల కాపాలాదారులకు రూ. 4వేల జరిమాన విధించినట్లు బెజ్జంకి క్రాసింగ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ తెలిపారు. గురువారం మండంలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ రహదారికి ఇరువైపుల నాటిన మొక్కలను మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన గొర్లకాపరి బుగ్గయ్యకు చెఉందిన గొర్లు మేయడంతో రూ.4 వేల జరిమాన విధించినట్లు తెలిపారు. ఈ మేరకు అయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా నాటిని మొక్కలకు పరోక్షంగా, ప్రత్యక్షంగా హాని కలిస్తే చర్యలు తప్పవన్నారు. చట్ట పరంగా జరిమాన విధిస్తామన్నారు.

## జాతీయ చేనేత ఐక్య వేదిక టి. రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారం విజయవంతం చేద్దాం

**కోహెడ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 11న ఉదయం 11 గంటలకు హైదారాబాద్‌లోని ఎల్‌బినగర్ జరుగుతుందని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి గోవిందు వెంకటేశం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేనేతవస్త్రాలు ధరించి ప్రాచీన కళను కాపాడుకుందామన్నారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలి

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్‌గోపాల్‌రెడ్డి

**అక్కన్నపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విఆర్ఎల జేఏసి పిలుపు మేరకు అక్కన్నపేట విఆర్ఎలు అక్కన్నపేట నుండి కొత్తకొండ వీరబద్ర దేవాలయం వరకు మోటర్ సైకిల్లపై యాత్రగా వెల్లి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కనువప్పు కలిగి ఇచ్చిన హామీలతో పాటు విఆర్‌ల న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల డివిజన్ అధ్యక్షుడు సమ్మయ్య, మండల అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు



టికెట్ తీసుకుంటూ బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## మోర్గికి ఆర్టీసి బస్సు సౌకర్యం

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండలంలోని గూడూరు నుంచి మోర్గి గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించారు. గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆర్టీసి బస్సులో టికెట్ తీసుకుని ప్రయాణించి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఆటంకాలు కలగకుండా నిత్యం ప్రశాంతంగా పాఠశాలలకు వెళ్లేందుకు ఆర్టీసి బస్సు ఎంతోగానో ఉపకరిస్తుందన్నారు. కాగా పూజా కార్యక్రమాలు నిర్వహించి బస్సును ప్రారంభించి మొదటి టికెట్‌ను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కొని ప్రయాణించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేత్రి పండరి, ఆత్మ కమిటి డైరెక్టర్ నాగిశెట్టిపాటిల్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, విద్యార్థులు, ఆర్టీసి అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ బాలుర హాస్టల్ విద్యార్థులకు నోట్ బుక్కులు, 350 మంది మంది విద్యార్థులకు దుప్పట్లను, బెడ్‌షీట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు విద్యబుద్దులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేరడానికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తారన్నారు. విద్యార్థులకు యూనిఫారం, నోటు పుస్తకాలు, బట్టలు, కాస్మోటిక్ వంటివి ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

**ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం:**

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి వార్డెన్లు రవీందర్, శ్రీనివాస్, జైపాల్ పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జీ, ఎంపీపీ తనయుడు రమేష్‌చౌహాన్, కౌన్సిలర్లు స్వప్న అభిషేక్‌శెట్కార్, తెరాసవి నియోజకవర్గ అద్యక్షులు తుర్కాపల్లి అంజాగౌడ్, నాయకులు బస్వరాజ్‌పాటిల్, వార్డెన్లు రవీందర్, శ్రీనివాస్, జైపాల్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సొసైటీ భవన నిర్మాణానికి భూమిపూజ



సొసైటీ భవన నిర్మాణానికి భూమి పూజచేస్తున్న చైర్మన్, అధికారులు

**కంది, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సొసైటీ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. సొంత భవనం లేక పాలకవర్గంతో పాటు రైతులు, అధికారులు అవస్థలు పడాల్సి వచ్చిందని సొసైటీ చైర్మన్ దొడ్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. భవన నిర్మాణం పూర్తయితే ఇన్నాళ్లు పడ్డ కష్టాలు దూరమవుయని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిసిఓ తుమ్మాప్రసాద్, తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, కంది సర్పంచ్ విమల వీరేశం, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కాసాల రాంరెడ్డి, ఖాజాఖాన్, శంకర్‌గౌడ్, నందు కిశోర్, శ్రీధర్‌రెడ్డి తదివతరులు పాల్గొన్నారు.

## భారత్‌జోడోకు మద్దతుగా కాంగ్రెస్ ర్యాలీ




జహీరాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** భారత్ జోడో యాత్రకు మద్దతుగా గురువారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ నిర్వహించింది. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మాజీ ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న పాదయాత్ర విజయవంతంగా పూర్తికావాలంటూ ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 150 రోజులు దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా తెలంగాణలో కొనసాగే పాదయాత్రలో రాష్ట్ర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వినతి చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, న్యాల్‌కల్, కోహీర్ మండలాల పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, పి రామలింగారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే భీమయ్య, కోహీర్, జహీరాబాద్ ఎంపిపి ఉపాధ్యక్షులు షాకీర్ అలీ, వి రాములు, నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, ఎంపి మోయిస్, చంద్రశేఖర్‌రెడ్డి, అక్బర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి సందర్శించారు. గురువారం ఆస్పత్రికి చేరుకున్న చైర్మన్ ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రిలో ఎమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని అడగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో సమస్యలు ఉంటే పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ మనోహర్‌రెడ్డి, డాక్టర్ ఫాని పరమేశ్వర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా సన్మానం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**

పట్టణంలోని పాత బీసీ గురుకుల పాఠశాలలో భవన నిర్మాణ కార్మికులకు, మేస్త్రీలకు ఉచితంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం ముగింపు సందర్భంగా భవన కార్మికులు, మేస్త్రీలు ఇన్‌స్టక్టర్లకు నగేష్, తారాసింగ్‌లకు పూల మాల శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పి.నర్సింలు, పి.రాజు, పండరి, రహమత్, రజినికాంత్, ఎన్.శ్రీను, హన్మంతు, ఎన్.మోజెస్ ఉన్నారు.



నగేష్ తారాసింగ్‌లకు సన్మానిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

# టీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి : ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం మండలంలోని శంశల్లాపూర్, గణేశ్‌పూర్, హుసెల్లి, మామిడ్గి, ఖలీల్‌పూర్ గ్రామాల్లో 1 కోటి 5లక్షల రూపాయల సిడిపి, ప్రత్యేక నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించిన పనులకు శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాల్లో అసరాపెన్షన్ లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం టిఆర్ఎస్ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుకున్నారని గుర్తుచేశారు. రైతులు, వ్యాపారులు, ప్రజలు, విద్యార్థులు, అధికారులకు సంక్షేమ పథకాలను గతంలో ఏప్రభుత్వం అందించలేదని, టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు అంజమ్మ, జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్, ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి పీటర్‌రాజు, సర్పంచులు మీనాక్షి ఈశ్వర్, లక్ష్మి, సుధారాణి వెంకట్‌రెడ్డి, జగదాంబ వినయ్, చంద్రన్న, నాయకులు నిరంజన్‌రెడ్డి, నర్సప్ప, శ్రీనివాస్, మారుతి, కిష్టారెడ్డి, ఇజ్రాయిల్‌బాబి, రత్నం, జనార్దన్‌రెడ్డి, తుక్కారెడ్డి, ఇమ్రాన్, ఖుర్షీద్, శివశరణప్ప, ఎంపిడిఓ సుమతి తదితరులు పాల్గొన్నారు.



శంశల్లాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**రేగోడ్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్మమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పేర్కొన్నారు. గురువారం గజవాడ, లింగంపల్లి, మర్పల్లి, కొత్త్యాన్‌పల్లి, రేగోడ్, ఇటిక్యాల గ్రామాలతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఆసరా పెన్షన్‌లా ధృవపత్రాలతో పాటు ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగింది. అంతకు ముందు 56 లక్షలతో కొత్త్యాన్‌పల్లి గ్రామంలో 4 కమ్యూనిటీ హాల్‌లకు 26లక్షలు, మన ఊరు-మన బడి కార్యక్రమంలో స్కూల్ భవనాలకు 36 లక్షలతో గురువారం భూమిపూజ నిర్వహించడం జరిగింది. అలాగే రేగోడ్ మండలంలోని ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే అందరికీ ఎక్కడ ఏ విధంగా లోటు లేకుండా ఇంటికి పెద్ద కొడుకుల, తల్లి దండ్రులకు ఆసరా పెన్షన్‌లను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చయ్య, టీఆర్ఎసనపార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, రేగోడ్ టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, సర్పంచ్‌లు, నర్సింలు, రవీందర్, విజయలక్ష్మిగుర్నాథరెడ్డి, మంజుల నాగయ్య, స్వామి, నిర్మలహనుమంతు, సుమంత్ వినోద్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఎంపిటిసి నరసింహులు మండల నాయకులు పాల్గొన్నారు.



కొత్త్యాన్‌పల్లిలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రంజోల్‌లో ఆసరా పెన్షన్‌పత్రాలను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## రంజోల్‌లో ఆసరా పెన్షన్ పత్రాల పంపిణీ

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంజోల్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు లబ్దిదారులకు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా తెలంగాణలో 46లక్షల కుటుంబాలకు ఆసరా పెన్షలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. రంజోల్‌లో 228 మందికి రూ. 2016, ఆరుగురికి రూ. 3016 చొప్పున పెన్షలు మంజూరైనట్లు, లబ్దిదారులకు మంజూరు పత్రాలు, కార్డులు అందించామన్నారు. కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియొద్దిన్, రైల్వేబోర్డు సభ్యులు షేక్ ఫరీదోద్దీన్, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌రావు, మాజీ మండల అధ్యక్షులు వైద్యనాథ్, నాయకులు మద్దరాంరెడ్డి, ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ్, దేవాని బాబు, గంజాయి మోహన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించన ఎమ్మెల్యే

**జహీరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తొలిపూజలందుకునే పార్వతీ తనయుడు వినాయకుడిని గంగమ్మ ఒడికిచేర్చే నిమజ్జనం కార్యక్రమాలు ప్రశంతంగా సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సూచించారు. గురువారం జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామ శివారులో జహీరాబాద్-బీదర్ రోడ్డుపై ఉన్న నారింజ ప్రాకెక్టును పోలీసులు, అధికారులు,నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 9న జహీరాబాద్ పట్టణంతో పాటు న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల నుంచి వినాయకులను నిమర్జనం చేసేందుకు నారింజకు వస్తారని, అందుకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేశ నిమర్జనం ప్రశాంతంగా ముగిసేలా ఎవరికి వారు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట సిఐ తోట భూపతి, ఎస్ఐ పరమేశ్వర్, టిఆర్ఎస్ నాయకులు పెంటారెడ్డి, బోడ భాస్కర్, ఉత్సవ కమిటి బాధ్యులు భాస్కర్, నామరవికిరణ్‌గుప్తా, శ్రీకాంత్‌రెడ్డి,ఇజ్రాయిల్ బాబి, తదితరులు ఉన్నారు.

## వినాయకుడి సేవలో యువత ఉత్సాహం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పట్టణంలో 40 సంవత్సరాల నుండి వినాయక పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుచున్నారు. మొదట 12 ప్రధాన దేవాలయాల వద్ద ప్రారంభమైన వినాయక ఉత్సవాలు నేడు సుమారు 300 పైగా ప్రత్యేకంగా నిర్మించిన మండపాలలో వివిధ ఆకృతులలో తయారు చేసిన వినాయకుని ప్రతిమలను 11 రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించుచున్నారు. ఈ ఉత్సవాలలో పెద్దవారితో పాటు యువతకూడా ఉత్సాహంగా పాల్గొనుచున్నారు. సదాశివపేట లోని శివశక్తి యూత్ అసోసియేషన్ యువత లోకేష్ జోషి, నిషాంత్ ఓకాంర్, వంశీదర్ పాటిల్, వాదోని దినేష్, అట్టిపాముల భరత్, మనోజ్, అజయ్, రాహుల్, కనక సందీప్, తెద్దెల్లి రాజశేఖర్, దినేష్ జోషి లు ప్రత్యేక ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుడికి ఘనంగా పూజలు నిర్వహించుచున్నారు.



చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువులో గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలను విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజక వర్గ పరిధిలోని 525 చెరువులలో 59 లక్షల 49 వేల చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీనాయకులు ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, గోవిద్, మత్స్యసహకార సొసైటీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిద్దేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు



సిద్దేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు చేస్తున్న దృశ్యం

**కంగ్టి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** శ్రీసిద్దేశ్వరస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సూపరింటెండెంట్ శివరాజ్ పర్యవేక్షణలో లెక్కింపు చేపట్టినట్లు ఈవో శివరుద్రప్ప తెలిపారు. 11నెలల తర్వాత హుండీ లెక్కింపులో భాగంగా రూ. 1,56,375 ఆదాయం వచ్చినట్లు తెలి పారు. గత శ్రావణమాసం నెల రోజుల పాటు ఈ ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎండోమెంటన శాఖ సిబ్బంది సంగమేశ్వర్, భుజంగం, అర్చకులు జయకృష్ణ, మల్లయ్య స్వామి, సిద్దేశ్వర సేవా సమితి సభ్యులు ఉన్నారు.

## న్యాల్‌కల్ పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**న్యాల్‌కల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికిరిణి డాక్టర్ గాయత్రిదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి చేరుకున్ని గాయత్రిదేవి ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రిలోని గదులను సందర్శించి డాక్టర్ శ్వేతప్రియతో పలు విషయాలను అడగితెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్సలు అందుకుంటున్న రోగులతో గాయత్రిదేవి చర్చించి ఆస్పత్రి సౌకర్యాలపై, వైద్యులు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. గాయత్రిదేవి ఆస్పత్రిని సందర్శించిన సమయంలో సూపర్ వైజర్ మార్త, ఎఎన్ఎం, సిబ్బంది ఉన్నారు.

# సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్దరించాలని సంతకాల సేకరణ

**సంగారెడ్డి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**

నూతన విద్యా విధానం(ఎన్ఇపి) 2020ని రద్దు చేయాలని,ప్రత్యామ్నాయ విద్యావిధానాన్ని రూపొందించాలని, సిపిఎస్‌పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతికి కోటి సంతకాల సేకరణతో మెమోరండం సమర్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం సదాశివపేట పట్టణంలోని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికల హైస్కూల్ సదాశివపేట నందు ఉపాధ్యాయులను ఉద్దేశించి టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు మాట్లాడుతూ నూతన విద్యా విధానం వల్ల విద్యార్థుల డ్రాప్ అవుట్ పెరిగే ప్రమాదం ఉందని, డిటెన్షన్ పాలసీ తిరిగి రావడంతో పేద పిల్లలు చదువుకు దూరమైయ్యే అవకాశం ఉందని, విద్య కేంద్రీకరణ, ప్రైవేటీకరణ, కార్పోరేటికరణ, కాషాయికారణ జరిగే ప్రమాదం పొంచి ఉందన్న నూతన విద్యా విధానం వెంటనే రద్దు చేసి ప్రత్యామ్నాయ పాలసీని రూపొందించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. భారత ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్దంగా రూపొందించబడిన ఈ విద్యా విధానం పట్ల దేశవ్యాప్తంగా విఫరీతమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ప్రభుత్వం మాత్రం గుట్టుచప్పుడు కాకుండా అమలు చేయడానికి పూనుకోవడం సమంజసం కాదని తెలిపారు.

అదే విధంగా అసంబద్దమైన కాంట్రీబ్యూటరి పెన్షన్ పథకం(సిపిఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలికలపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనశ్రీ, మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ గాయత్రి, టిఎస్‌యుటిఎఫ్ నాయకులు కిష్టయ్య, బలరాం, కృష్ణ, గిరిధర్, అంబేద్కర్, పర్లాల్, అరుణ, కీర్తన, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాలికల పాఠశాలలో మాట్లాడుతున్న టిఎస్‌యుటిఎఫ్ నేతలు

## నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** సిఎం కేసీఆర్ నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చలని సంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ వి.నరేందర్ ప్రభుత్వానికి డిమండ్ చేశారు. గురువారం ఆయన నారాయణఖేడ్‌లో నాయిబ్రాహ్మణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం సిఎం కేసీఆర్ వ్యక్తిగత రుణాల కింద రూ.1లక్ష వరకు మంజూరుచేస్తామని అప్పట్లో హామినిచ్చారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆరు సంవత్సరాలు దాటినా మంజూరు చేసిన పథకాలు, ఇచ్చిన హామీలు ఎక్కడవేసిన గొంగడి అక్కడేఅన్న చందంగా మారిందన్నారు. కులవృత్తినే నమ్ముకుని జీవిస్తున్న మాకు సిఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన కోరారు. 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేసి నాయిబ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని నాయిబ్రాహ్మణులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా పరికరాల పంపిణీ

**జోగిపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** అందోలు మండల పరిధిలోని 130 మంది దివ్యాంగులకు వివిధ రకాల ఉపకరణాలు, సహాయ పరికరాలను గురువారం డిడబ్లువో పద్మావతి, అందోలు జడ్పీటిసి రమేష్ అందచేశారు. జోగిపేట ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన దివ్యాంగులకు ఈ పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని దివ్యాంగులకు సంగారెడ్డి మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆలిమ్కోల సంయుక్త ఆధ్వర్యంలో పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సత్యనారాయణ, ఆలిమ్కో సభ్యులు, సిడిపివో రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం పిహెచ్‌సిని పరిశీలించిన సర్పంచ్

**జిన్నారం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం పంచాయతీ బాధ్యులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సందర్శించారు. గురువారం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ నీలం సంజీవ, టిఆర్ఎస్ నాయకులు వెంకటేశంగౌడ్ ఆస్పత్రిని సందర్శించి పరిసరాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఇక నుంచైనా సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడగి తెలుసుకున్నామని, పరిష్కారానికి పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బ్రహ్మానంద గౌడ్, రమేష్, రాము, మల్లేశ్, చంద్రారెడ్డి, నిఖిల్, బాలరాజు ఉన్నారు.

## నేడు బాలాజీ నగర్‌లో అన్నదానం

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రులను పురస్కరించుకుని ఆయా వాడల్లో కొలువున్న గణనాథులు నిత్యం భక్తుల పూజా కార్యక్రమాలు అందుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా బాలాజీ నగర్ ఉత్సవ కమిటి, బాలాజీ నగర్ యూత్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఈ నెల 9వ తారీఖున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటి బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాత్రి 7గంటలకు మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహచనున్నట్లు, భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఏకదంతుడిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించాలని 6వ వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్‌రెడ్డి వినతి చేశారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



వినాయకున్ని పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలు పటేల్‌గూడ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను గురువారం పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనాల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రధాన చెరువుల వద్ద ప్రభుత్వ శాఖల సమయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## వాటర్‌ట్యాంక్ ప్రారంభం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీమాణిక్‌ప్రభు ఆలయంలో నూతన బోరింగ్, వాటర్ ట్యాంక్‌ను పిఎంఆర్ డెవలపర్స్ పులిమామిడి రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు పిఎంఆర్ డెవలపర్స్ పులిమామిడి రాజును పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాపల సంఘం అధ్యక్షులు హన్మంతు, సభ్యులు ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు తుల్జారామ్, కౌన్సిలర్ సతాని శ్రీశైలం, పవన్, చిదానందం, చంద్రశేఖర్, విజయ, శంకర్ ప్రభు, ఎశ్వకర్, వెంకటేశం, మనోహర్, నారాయణ, నాగభూషణం, అన్నమ్మ, ఉష, నిర్మల, అనురాధలు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌లు పంపిణీ

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు అందిస్తున్నామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 7, 13వ వార్డులలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 68మంది లబ్దిదారులకు ఆసరా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుజాత, ఆర్ఓ వెంకటరామయ్య, కౌన్సిలర్ రాజు, లావణ్య శశిధర్‌రెడ్డి, కృష్ణ. కల్పన ఉపేందర్‌రెడ్డి, చంద్రకళ గోపాల్, కో అప్షన్ సభ్యులు రాములు, పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఆలయ సభ్యులు అంజిముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ల ధృవపత్రాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

## విద్యార్థి అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** నీట్ పరీక్షలో ర్యాంక్ తక్కువ రావడంతో ఓ విద్యార్థి ఇంటి నుంచి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయిన సంఘటన సంగారెడ్డి పట్టణంలో గురువారం జరిగింది. విద్యార్థి తండ్రి కథనం ప్రకారం...పట్టణ శివారులోని పోతిరెడ్డిపల్లి కేవిస్‌నగర్ కాలనీలో నివాసం ఉండే ఫిజియోథెరపిస్ట్ నంబి వేణుగోపాల్ తనయుడు నంబి డాన్ వేదాంత్(18) ఇటీవల నీట్ పరీక్ష రాశాడు. పరీక్షలో ర్యాంక్ తక్కువగా రావడంతో గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి పోయాడన్నారు. కుమారుడు ఎంతకూ ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల వద్ద ఆచూకి కోసం వాకాబు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇంట్లో నుంచి వెళ్లే సమయంలో బ్లాక్ కలర్ ప్యాంట్, బ్రౌన్ కలర్ టీషర్టు వేసుకుని ఉన్నాడన్నారు. విద్యార్థి తండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.